సాక్షి 7/10/15

# జిల్లా అథ్లెటిక్స్‌లో విజయ్‌కుమార్‌కు ప్రథమం



విజయ్‌కుమార్

రామచంద్రపురం : జిల్లా అథ్లెటిక్స్ ఓపెన్ మీట్ రెండు విభాగాల్లోనూ వీఎస్‌ఎం కళాశాల బీఏ విద్యార్థి రెడ్డి విజయ్‌కుమార్ ప్రథమ స్థానంలో నిలిచారని ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రామాంజనేయులు మంగళవారం తెలిపారు. డిస్కస్ త్రో, షాట్‌పుట్‌లో జిల్లా స్థాయి ప్రథమ స్థానంలో సాధించాడని పేర్కొన్నారు. ఈనెల 2న కాకినాడ ఆర్‌ఎంసీ గ్రౌండ్స్‌లో జిల్లా మీట్‌లో రెడ్డి తన సత్తా చాటాడని తెలిపారు. ఈనెల 9, 10, 11 తేదీల్లో శ్రీకాకుళంలో జరిగే రాష్ట్ర స్థాయి మీట్‌లో విజయ్‌కుమార్ పాల్గొంటారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

7/10/15

# జిల్లా అథ్లెటిక్స్‌లో విజయ్‌కుమార్‌కు ప్రథమస్థానం



రామచంద్రపురం: జిల్లా అథ్లెటిక్స్ ఓపెన్‌మీట్‌లో వీఎస్ఎం కళాశాల బీఏ విద్యార్థి రెడ్డి విజయ్‌కుమార్ రెండు విభాగాల్లో జిల్లా ప్రథమస్థానంలో నిలిచినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రామాంజనేయులు తెలిపారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ డిస్కస్‌త్రో, షాట్‌పుట్‌ల్లో విజయ్‌కుమార్ జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించాడన్నారు. ఈ నెల 9, 10, 11 తేదీల్లో శ్రీకాకుళం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో అతడు పాల్గొంటాడన్నారు. కళాశాల కార్యదర్శి ఎంవీవీ సుబ్బారావు, ప్రిన్సిపాల్ రామాంజనేయులు, పీడీ షేక్ లహరున్నీసాబేగం అతడ్ని అభినందించారు.